REGD. NO. M. 3152

11-12-53 శుక్రవారం

ESTD. 1930
జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 49 |
|---|---|---|

## కమ్యూనిస్టుల శీర్షాసనం!

అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ నాయకులైన చండ్ర రాజేశ్వరరావు కొత్తగూడెంలో డిసెంబరు 5 తేదిన ఒకపత్రికటనచేస్తూ విశాలాంధ్రలో ప్రాజెక్టులనిర్వహణకూ, పరిశ్రమలస్థాపనకూ తన సంపదనంతా వినియోగించేటట్లయితే నిజాము నవాబును విశాలాంధ్రకు రాజప్రముఖుగా వుంచుకునేవిషయం భారత కమ్యూనిస్టుపార్టీ సుముఖంగా ఆలోచిస్తుందని చెప్పారు. రాజప్రముఖులను పూడదోయాలనే ప్రధానమైన కమ్యూనిస్టుల విధానానికి రాజేశ్వరరావుగారి సూచన పరస్పరవిరుద్ధం. అంటే కమ్యూనిస్టుల రాజకీయాలు రంగు మారుస్తూ శీర్షాసనరూపం ధరించాయి.

# లోక్‌పార్టీ శాసనసభ్యులకు రంగాగారి లేఖలు

## రాజధానివిషయంలో వారే స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకోవాలని సూచన?

### మంత్రివర్గంలోని మూడువర్గాలు సమష్టిగా వ్యవహరించకుంటే, ప్రభుత్వానికి స్థిరత్వంలేదు, రాష్ట్రానికి మోక్షంలేదు

రాజధాని నిర్ణయంలో కర్నూలులో జరిగిన రభసతర్వాత, రాజకీయపార్టీల సందడి కొంత వరకు అణగింది.

ప్రతిపక్షాలను చీకమక పట్టించిన కాంగ్రెస్ నాయకులు గుట్టుచప్పుడుగా వున్నారు. కాని కమ్యూనిస్టులు మాత్రం యీ అవకాశాన్ని చక్కగా వినియోగించ దలచుకున్నట్లున్నది. విజయవాడ - గుంటూరు ఓడిపోవుటకు కారకులనే పేరుతో కాంగ్రెస్, లోక్, విజయనగరం రాజా వర్గాలపై ప్రతిటవునలో బహిరంగ సభలు జరిపి దుమ్మెత్తిపోశారు. కాని కమ్యూనిస్టుల అదృష్టమల్లా - ఒక్కరూ గవర్నరు వుపన్యాసానికి తమ సవరణను ఎందుకు వుపసంహరించుకోవలసి వచ్చింది అని ప్రశ్నించినవారు లేకపోవడమే! అడిగినా అది ఎవరో ఒకరిని తిట్టడమే కారణమంటారేమో!

☆

రాజధాని విషయంలో అన్నిపక్షాల దెబ్బ తిన్నది లోక్‌పార్టీ. ఎన్ని కారణాలైనా చెప్పకోవచ్చుగాని, మొన్న ఓటింగులో వారిపాత్ర సమర్థించుకోనటుకు వీలులేని విధంగావుంది.

మేము గతవారమే చెప్పినట్లు లోక్‌పార్టీ శాసనసభ్యులు పొరపాటుచేస్తే అది సమర్థనీయం కావచ్చు. కాని పార్టీ నాయకుడు, విజయవాడ - గుంటూరుకు తాను ఓటుచేసి తీరగలనని సూర్లాకోటు మెందలు, శ్రీకాకుళం వరకు చెప్పినవ్యక్తి, మంత్రిత్వానికి రాజీనామా నిచ్చయినా పార్టీనిర్ణయానికి కట్టుబడగలనని ప్రకటించినవ్యక్తి - శ్రీ లచ్చన్నగారు పొరపాటు పడడానికి కారణమేమీ కనుపించదు.

సంజీవరెడ్డి ప్రభృతులు మోసంచేశారని ఆరోపిస్తే ప్రయోజనముండదు. తమ మాట సాగించుకొనుటకు వారు ఎన్ని ఎత్తులైనా ఎత్తుతారు, ఎంత యింద్రజాలమైనా ప్రయోగిస్తారు. అందులో ఆశ్చర్యంలేదు, అసహజత్వం లేదు. కాని మనం చురుకైన వారమైతే, మన మునుపటి నిర్ణయానికి కట్టుబడి వుండాలనే పట్టుదల, నీతి, నిజాయితీవుంటే, చిత్తస్థయిర్యమూ వుంటే ఎన్ని మహేంద్రజాలాలైనా ఎవరినీ కదపలేవని మా అభిప్రాయం. పార్టీకి వ్యతిరేకంగా, నాయకుల ఒత్తిడికి సహించి, కాంగ్రెస్ అధ్యక్షుడు సహాధ్యక్షులను ప్రక్కనపెట్టి, అయిదుగురు కాంగ్రెస్ శాసనసభ్యులు చివరి నిముషంవరకు స్థిరంగా నిలువగలిగారంటే, యీ లోక్‌పార్టీ శాసనసభ్యులు సిగ్గుపడవలసి వుంటుందేమో!

స్థానిక అభిమానాలుండవచ్చు. కాని ఆ విషయము ముందుగా స్పష్టంగా పార్టీలోనైనా చెప్పివుండాలిగదా! విజయవాడ సమావేశంలో గుంటూరు - విజయవాడ తీర్మానాన్ని ఏకగ్రీవంగా - ఎలాంటి అనుమానము, ఆక్షేపణ లేకుండా - అంగీకరించి, తమ పార్టీకి, తమ నిజాయితీకి పరీక్షాసమయం వచ్చినపుడు దిగజారడం శోచనీయం.



లోక్‌పార్టీ అభ్యర్థిగా స్టేట్‌కౌన్సిలుకు ఎన్నికైన పార్టీ కార్యదర్శి శ్రీ వి. వి. రమణ

వ్యక్తులను చీలదీయడంలో కాంగ్రెసులో కొన్ని అందెవేసిన చేతులున్నాయి. మొన్న ఓటింగులోకూడా కొందరు లోక్‌పార్టీ సభ్యులు యీ పొరపాటుచే పడ్డారు. తమ పార్టీలో ఎవరో ఒక సభ్యుడు చెప్పినమాటను - పార్టీ నిర్ణయముగా, లచ్చన్న నిర్ణయంగా భావించి ఓటుచేయడం జరిగిందనికూడా మా చెవికి వినిపించింది.

★

లోక్‌పార్టీ సభ్యుల యీ ప్రవర్తన చర్య నాయకుడు రంగాగారికి ఎంతో మనఃక్లేశాన్ని కల్గించివుంటుంది. పార్టీసమావేశంలో తేలలేక, బయట అప్రతిష్టాకరంగా వ్యవహరించడం బాధాకరంగావుంటుంది. రంగాగారు పార్టీ శాసనసభ్యులకు ధీటైనంత వృత్తిరాలు వ్రాశారని, రాజధానివిషయంలో సభ్యులకలిగించిన క్షోభకు తన ఆక్షేపణను తెలుపుతూ, యీ విషయంలో సభ్యులు స్వచ్ఛందంగా ఒక నిర్ణయానికి రావలసి వుంటుందని అందులో సూచించారని తెలుస్తున్నది.

★

వ్యవసాయమంత్రి లచ్చన్నగారు విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటిస్తున్నారు. బహుశా వారుకూడా అందరు శాసనసభ్యులను కలుసుకోగలరు. మూడు రోజులక్రితమే లోక్‌పార్టీ శాసనసభ్యుల సమావేశంకూడా లచ్చన్న అధ్యక్షాన కాకినాడలో జరుగగలదని తెలుస్తున్నది. ఇందులో ఏమి జరుగుతుందో చూడవలసి వుంటుంది.

★

రేపు శాసనసభ సమావేశంలో రాజధాని ప్రశ్న తిరిగా చర్చకువచ్చే అవకాశం లేదు. కాని బడ్జెటుకు సంబంధించి వుంటుందికాబట్టి, ప్రభుత్వపార్టీ మెరుగ్గా మెలగవలసి వుంటుంది. కర్నూలు అభివృద్ధిపై చేసే వ్యయాంపట్ల లోక్‌పార్టీ అదిమంతి సుముఖంగా వున్నది. కాబట్టి మంత్రివర్గానికి పూర్తిబలం వుండగలదు.

ఏమైనా యీ విభేదాలతో రాష్ట్ర అభ్యుదయం దెబ్బతినిపోతున్నది. యింకమీదనైనా మంత్రివర్గంలో వుండే మూడుపార్టీలు కలసి ఒక నాయకత్వాన్ని యెన్నుకొని, కార్యక్రమం, విధానాల విషయంలో ముందు నిర్ణయించుకొని సమష్టిగా వ్యవహరించకుంటే మంత్రివర్గం నడుపుట చాలకష్టం. రాష్ట్రానికి కనీసం, ప్రజలకు కించిత్ మేలు చేయుటకు నిర్వాహణవసాగుతుంది. రాష్ట్రంలోని నేటిపరిస్థితులను ప్రకాశంపంతులు, ఆచార్య రంగా, సంజీవరెడ్డి ప్రభృతులు కలసి సంప్రదించుకోవడం అవసరంగా వుంటుంది.

## నక్కలగండి ప్రాజెక్టు

### 9 లక్షలఖర్చుతో రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తుందట

క్షామనివారణ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి 5 కోట్ల రూపాయల విరాళాన్నిచ్చింది.

ఇందులో సుమారు 3 కోట్లరూపాయలు వెచ్చించి కడప కర్నూలు కాలువను అభివృద్ధి పరుస్తారట.

మిగతా మొత్తాన్ని వివిధజిల్లాలలో చిన్న యిరిగేషన్ ప్రాజెక్టులమీద ఖర్చుచేస్తారు.

ఇటీవల శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కర్నూలు వెళ్లినపుడు, చీఫ్ యింజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారితో నీటివనరులనుగూర్చి దాదాపు ఒకగంటసేపు సంప్రదించారు.

వివిధ జిల్లాలలో ఖర్చుచేసే మొత్తంలో, నెల్లూరుజిల్లాకు సంబంధించి ఉదయగిరి తాలూకాలోని నక్కలగండి ప్రాజెక్టును నిర్మిస్తారని చీఫ్ యింజనీరు శ్రీ గోపాలరెడ్డిగారికి చెప్పినట్లు తెలుస్తున్నది. దీనికి దాదాపు 9 లక్షల రూపాయలు ఖర్చుకాగలదట. ఉదయగిరి తాలూకాలో గండిపాలెం తర్వాత, నక్కలగండే పెద్దప్రాజెక్టు.

—మా. వి.

## రామమూర్తి హోటల్

మీ అందరి ఆదరాభిమానములను చూరగొన్న, మీ రుచులకు అనుగుణంగా చేయగలిగిన మీ వాడు యస్. రామమూర్తి మిలిటరీ హోటల్

కొత్తహాలుకు యెదురుగా కేశవులు హోటలులోకి మారింది

నెల్లూరులో సుప్రసిద్ధమైన మాంసాహార భోజనము కావాలంటే మాహోటలుకు రండి

ప్రొప్రయిటరు: యస్. రామమూర్తి

# శ్రీ బలరామయ్య స్మృతికి సింహపురి సానుతాపం

## నెల్లూరులో బ్రహ్మాండమైన పౌరసభ

చనిపోయింది 29-10-53 న. స్మారక సభ 6-12-53 న. అంటే 5 వారాల తర్వాత జరిగిందన్నమాట. అదీ గాదేపల్లి రామయ్య గారికి బలవం కట్టుకొని తిరిగితే. ఏతే యిది బలరామయ్యమీద అభిమానం లేక గాదు; పట్టు కొని పిలవలేక పోవడం లేక. "మాట్లాడేవారు దొరక గాక" —ఏకార్యానికి అంతే.

నాలుగున్నరకు మీటింగంటే నాలుగు గంటలకే ఫిలప్ అయిపోయింది లక్ష్మీనరసా రెడ్డి టవున్‌హాల్. మామూలుగా స్మారక సభ అంటే 25 మందికి మొక్కుబడి సభలు. అయితే దీనికి రెండు కారణా లున్నయిలెండి! అందరికీ తెలియపోవడం ఒకటి; తెలిసినా రాకపోవడం ఒకటి— ఈదినం స్మారక సభకు యింత జనసమ్మర్దానికి ముఖ్య కారణాలున్నయి. యన్. టి. రామారావు వస్తాడని ప్రకటించడం, బలరామయ్య యెడ గల అభిమానం, గాదేపల్లి శ్రమ అనుకోక యిల్లిల్లు తిరగడం. ఈ మూడు కారణాలు—

చివరకు యన్. టి. రామారావు రానేలేదు. నాయకులు వస్తానని రాకపోవడం అదేం తెలుసు. నోటీసులతో అవ్యవధిగా పేర్లు వేసుకొన్న పెద్దలే సభకు రాకపోవడం యిదే తెలుసు.

సభ ప్రారంభమైంది. యన్. టి. రామారావు రాలేదనేటప్పటికల్లా సినిమాస్టూడెంటు పాపులేషన్ వారికి బుద్ధి చెప్పడంతో పెద్ద మనిషి మంగమూరి సుబ్బారావుగారు మాట్లా డేఅవకాశం లేకుండా సినిమాపాల సేపు ఆగి పోవలసివచ్చింది. ఈ అల్లరినిగూర్చి చివర అధ్య క్షుడు రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు యీ చెంప ఆ చెంప మృదుమధురంగా వాయించారులెండి! అల్లరిమూక పోయిన తర్వాత నిండుసభ శాంతం గా జరిగిపోయింది.

సభలో మంగమూరు సుబ్బారావు, రామ నాయుడు, ఏకుర్త్యాల రామచంద్రయ్య, పులి గండ్ల రామకృష్ణయ్య, విద్వాన్ గోపాలరెడ్డి, గాదేపల్లి రామయ్య, యింద్రగంటి సుబ్రహ్మ ణ్యంగారలు బలరామయ్యగారి నాట్య కౌ శలము, మధురమగు సంగీత గానవిధానము, వ్యవహారదక్షత, బుద్ధివిధానము, మాటనమ్మకం, వదాన్యత, స్నేహవాత్సల్యము, చలనచిత్ర నిర్మాణ కౌశలత మున్నగు విషయముల గూర్చి విపులముగ ప్రసంగించి బలరామయ్య గారితో తమకుగల సాహచర్య, సామీప్య, సారూప్య, సాన్నిధ్య అనుభవముల వెల్లడించిరి. పాపం! గాదేపల్లి రామయ్య చివరకు గద్గదిక తో మాట్లాడలేకపోయినాడు. అధ్యక్షుడు రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు సభాధ్యక్షులూ కే గా యీ సామర్థ్యాలలో తనకుకూడ అవకాశం లభించుట అదృష్టమన్నారు. సానుభూతి తీర్మానంతోగూడ బలరామయ్యగారి ఛాయా చిత్రము పురమందిరాన ప్రతిష్టించుటకొక కమిటీని వేసిరి.

రేబాల దశరథరామిరెడ్డి, టంగుటూరు లక్ష్మీనరసారెడ్డి, అడపాల వెంకటకృష్ణారెడ్డి, కిరసనాయిలు శివయ్య, రేబాల లక్ష్మీనరసా రెడ్డి, గాదేపల్లి రామయ్యగారలు యిందు సభ్యులు. రామయ్య యీ కమిటీకి సెక్రెటరీ కూడా—

ఆలస్యమైనా ఆక్కన నిండు పేక్షకులు గల సభంతా గిక్కిరుమనకుండా ప్రశాంతంగా చివరిదాకా వుండినది.



స్వర్గీయ బలరామయ్యగారి కొమారుడు కృష్ణమూర్తిగారు సింహపురిలో తండ్రిపేరు శాశ్వతంగా వుండేటట్లు చేయుగాక యని మా ప్రార్థన. —మా. వి.

# హిందీలో 'దేవదాసు' చిత్రనిర్మాణం

## బిమల్‌రాయ్ తనకు ప్రోత్సాహమిస్తానన్నాడని డి. యల్

ఇద్దరమూ కూర్చున్నాం నేనూ డి. యల్. గారున్నూ. "కన్యాశుల్కం" తీస్తారని విన్నాను. నిజమేనాండీ" అనడిగాను.

"అదేం లేదండీ" అన్నారాయన. "నేను మీతో హిందీలో దేవదాసు తీస్తానని చెప్పాను. ఈ మధ్య గుడ్‌విల్ పిక్చర్స్‌వారు, అంటే దేవదాసు డిస్ట్రిబ్యూటర్లు — బొంబాయి దర్శకుడు బిమల్‌రాయ్‌కి దేవదాసు చిత్రాన్ని చూపించమని అడిగారు. భరణీస్టూడి యోలో నేను ప్రొజెక్షన్ ఏర్పాటు చేశాను. బిమల్‌రాయ్ చిత్రాన్ని చూశాడు. బావుందని నన్ను అభినందించి, హిందీలో తీసేటప్పుడు తన పూర్తి సహకారాన్ని అందిస్తాననీ, మంచి స్క్రిప్టు రచయితనీ, పాటల రచయితనీ తానే రెకమెండ్ చేస్తాననీ చెప్పాడు........"

"అయితే, ఆ నే దేవదాసుని మళ్లీ తియ్య బోతూన్నట్లూ, దేవదాసు ప్రొడ్యూసర్ అంతా తనకే సహకారాన్ని ఇవ్వబోతూన్నట్లూ - బిమల్‌రాయ్ ఒక ప్రకటన చేశాడు. మీరు చూశ్లేదా?"

"చూడలేం. చూశాను. నాకు సహకారా న్ని సహాయాన్ని, చేస్తానని తానే చిత్రాన్ని తియ్యబోతున్నట్లు ప్రకటన చేశాడు. ఎంత వింతగా వుందో చూడండి."

"అయితే మీకు కాపీరైట్ ఇంకా తీసు కోలేదా?"

"అందుకు ప్రయత్నాలు ఇదివరకటినుంచీ చేస్తున్నాను కొత్తరాయాలమీద కొత్తరాయా లకి ఎక్కువ అభిమానం అన్న సంగతి తెలియం దెవరికి? ఓ పెయ్యి రూపాయలు ఎక్కువయినా,

### చిట్ చాట్

#### మల్లిక్

వాళ్లవాళ్లకే కాపీరైట్ హక్కు ఇచ్చుకుంటా రు. అందువల్లనే బిమల్‌రాయ్ అంతధైర్యంగా ప్రకటించగలిగింది."

"అయితే మీరేంచేస్తారు?"

"ఏంచెయ్యగలం! కాపీరైట్ నాకు లభ్యం కానందువల్ల ఊరుకోవడంతప్ప ఏంచెయ్యగలిగిం దేముంది? అయినా ప్రస్తుతం ఒక చక్కని కథని ఉత్తరాది ప్రేక్షకుల్ని ఊరగలిగి తయారు చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాను. అంత అంత స్థులో కథ కుదిరింటా-హిందీచిత్రాన్నే తీస్తాను. కుదరనిపక్షంలో కొద్దిమార్పులతో ఆ కథనే తెలుగులో చిత్రాన్ని తీస్తాను."

"మీరు తీస్తారా? వినోదా తీస్తుందా?"

"కొందరు వినోదానిగురించి చిత్రంగా ఊహాగానాలు చేస్తున్నారు. నేను, సముద్రాల, శేషగిరి విడిపోయి 'వినోదా' ప్రొడక్షన్స్‌ని నడిపేస్తామని! ఊహాగానాలు చెయ్యడంవరకే కాదు, బాధ్యతారహితంగా ఒక పత్రిక ప్రకటించడంకూడా జరిగింది. వినోదా ప్రొడక్షన్స్ చిత్రాన్ని తీస్తుందో లేదో మీరే చూద్దురుగాని" అన్నారాయన.

ఇంతలో ఎవరో వచ్చారు. నేను మళ్లీ వస్తా ననిచెప్పి బయల్దేరి వచ్చేశాను.

# ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం. జ. రై.

పి. పార్వతీశం మత్తుకూరు.

ప్ర: శివరావు హిందీచిత్రింలో నటించడంకోసం బొంబాయి వెళ్లాడా? అయితే తెలుగు చిత్రాల్లో ఇక నటించడా?

జ: శివరావు బొంబాయి వెళ్ళడం కాదు. బొం బాయే శివరావుదగ్గరకు వస్తుంది. తెలుగు, హిందీచిత్రాల్లోనే కాదు. లేటిన్, గ్రీక్, ఇంగ్లీష్ చిత్రాల్లోకూడా నటిస్తాడట.

* * *

చిల్లర మోహనరావు తెనాలి.

ప్ర: మన తారలలో, నిశాసీరాములు యెంతమంది ఉండి ఉంటారండీ?

జ: మిస్ట్రాన్‌వచ్చి, మీరే ఆలెక్కలు సేకరించు కుంటే, ఖచ్చితంగా తేలుతుంది.

* * *

ప్ర: నేను ఏ చిత్రమూ - పోలీసులా, కోర్టులు, వగైరాలు లేకుండా తయారుకావడం లేదు. కారణం తెలియచెయ్యండి.

జ: ఏదో ఒక చిత్రాన్ని, లేక ఒక సన్నివేశాన్ని ఒక పాత్రని అనుకరించడమే పనిగా పెట్టు కున్నందువల్లే, ఇలాటి 'రిపిటీషన్' తప్పని సరి అయిపోతుంది. అందువల్లే మన చిత్ర నిర్మాణం యెక్కడున్నా వేసంగిలో అంటు వేసినచోటనే ఉన్నా నన్నట్లు ఉంది.

* * *

ప్ర: 'సినీఅడ్వాన్స్' పత్రికలో మద్రాసు స్టూడి యోలను గురించి చెప్తూ - ... వి. యం. జెమినీస్టూడియోలే పెద్దవనిచెప్పారు. ముఖ్య మైన 'వాహినీ'ని మరచిపోవడ ! ఏమిటండీ?

జ: తెలుగువాడి విశిష్టతని ఉల్లేఖించడం ఇష్టం లేకేమో!

* * *

వెలుగూరి కృష్ణయ్య నాయుడుపేట.

ప్ర: "లక్ష్మి"చిత్రంలో కృష్ణకుమారి, తులసికోట వద్ద పూజచేస్తున్నప్పుడు తులసికోట లోపలి

● [illegible] పేజీలో

